# ‘రచన’ రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత ‘రచన’ సంచికలు చూసి నొచ్చుకుని, ‘ఎందుకండీ ఇలా పడేశారు?’ అనడిగేరు.

‘సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను’ అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

‘వాటి ఖరీదు అంత కాదండీ’ అంటే, ‘పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!’ అని రిటార్ట్ ఇచ్చేరు.

‘అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన ‘బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు’ అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను’ అని అనడంతో, ఆయన, ‘భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!’ అన్నారు.

‘స్వచ్ఛ భారత్’, ‘స్వచ్ఛ హైదరాబాద్’ సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత ‘రచన’ సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ ‘రచన’ చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి ‘రచన’ తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని ‘వేలు’ పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of "**RACHANA**"
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 15
సంచిక : 12
మార్చి : 2016

రచన ఇంటింటి పత్రిక

286

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: చరిత్ర శిథిలం :: చిత్రకారుడు : బాపు (1965)

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

'బాల స్మరణీయం'
పేజీలు : 90 - 98

## సీరియల్ రచనలు

హలో... లక్షణా!
– వసుంధర 11
అనూహ్య పెళ్ళి
– సలీం 49

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 286
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 41
మనలో మనిషి : డి.వి. నరసరాజు
– కవన శర్మ 85

## కథలు

అదీ సంగతి – ఎమ్.వి.వి.సత్యనారాయణ 23
హాయాంగ్ హో – ప్రతాప రవిశంకర్ 27
ఫొటో నవ్వుతోంది – దావులూరి జయలక్ష్మి 30
కథాపీఠం కథ ...
నాన్నగారి కోటు – 'కీర్తిప్రియ' 33
వసంతంలో మూగవోయిన కోయిల
– యండమూరి సత్య కమలేంద్రనాథ్ 62
కథాపీఠం కథ ... కనుచూపు మేరలో...
– కన్నెగంటి అనసూయ 69
కథాపీఠం కథ ... నిశ్శబ్దపు తెర
– మంత్రవాది మహేశ్వర్ 75
ఆనాటి జ్యోతి మాసపత్రిక కథ • [illegible]...
చరిత్ర శిథిలం – కె. వివేకానందమూర్తి 90

వచ్చే సంచికలో కథకులు ..........

**మద్దాళి నిర్మల : ఎనుగంటి వేణుగోపాల్ : అంబల్ల జనార్దన్ తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

**సంపాదకుడు**
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

1963 'రిపబ్లిక్ డే'న ప్రారంభమైన 'జ్యోతి' మాసపత్రిక 'రాధమ్మ పెళ్లి ఆగిపోయింది', 'రిబ్బను ముక్క' కథల ద్వారా తెలుగు సాహితీ లోకానికి 'బీనాదేవి' గారిని అందించింది. తొలి సంచికలోని ఏకైక రచయిత్రి యద్దనపూడి సులోచనా రాణిగారి 'సెక్రటరీ' నవలను 13 నెలల (మే, 1964–జూన్, 1965) పాటు ప్రచురించి సంచలనం సృష్టించింది.

ఆ తర్వాత ఆ ఇద్దరూ తెలుగు నవలా గమనాన్ని ఎలా ప్రభావితం చేశారన్నది చరిత్ర!

'జ్యోతి'లో కథ పడితే ఓ గొప్ప ఆ రోజుల్లో! ప్రతీ రచయితా తాను 'జ్యోతి' రచయితనని చెప్పుకుని రొమ్ము విరుచుకుని తిరగాలనుకుని తాపత్రయపడిన కాలం అది!...

అలాంటి 'జ్యోతి'లో అప్పటి ఓ ఛోటా రచయిత కథలు ఏకంగా ఆరు, 32 నెలల వ్యవధి(సెప్టెంబరు, '63 – మే, '66)లో, ప్రచురింపబడటం ఓ రికార్డే!... అవి – 'చావు', 'జ్వరం', 'చలిలో చిన్నవాడు' ('కెమీరా' అన్న దొంగ పేరుతో), 'మనసు చాలని మంచి బ్రతుకు', 'చరిత్ర శిధిలం', 'పోలీ శాంతి మియా వీరా' ('వివేకమ్' అన్న క్లుప్త నామంతో).

'చావు' ప్రచురిస్తూ '*తెలుగు కథకి యుక్తవయస్సు రాలేదని ఎవరనగలరు?*' అని సంపాదకీయంలో ఒకే ఒక వాక్యంతో ఆ కథని పాఠకులకు పరిచయం చేశారు శ్రీ నండూరి రామ మోహనరావుగారు. ఆ తర్వాత ఆరు నెలలకు ఆ రచయిత పరిచయమయినపుడు, '*ముక్కుపచ్చలారని ఈ కుర్రవాడా ఆ ముదురు కథ వ్రాసింది*' అని ఆశ్చర్యపోయానని ఆయనే ఓ సందర్భంలో అన్నారు.

అప్పటి తోటి కుర్రకారు రచయితలు ఉడుక్కుని అసూయ పడేలా చేసిన ఆ రచయిత వైజాగ్ మెడికో కె. వివేకానంద మూర్తి. ఆ తర్వాతి కాలంలో మరెన్నో మంచి కథలు రాసినా అతని 'చరిత్ర శిధిలం' కథంటే నాకెంతో ఇష్టం! అయితే, అప్పట్లో, ఆ కథ మొదట్లోనే కాళ్లు పోయిన నరసింహాచార్యులికి కనుచూపు కూడా లేదని చెప్పడం అంతగా నచ్చలేదు. ఆయన కూతురిచేత కథాంతంలో చెప్పిస్తే మరింత బాగుండి ఉండేదేమో! రచయిత ఏ ఉద్దేశ్యంతో అలా రాశాడో తెలిస్తే బావుణ్ణు!



కథంతా ఒక ఎత్తయితే దానికి బాపు చేసిన చిత్రరచన మరొక ఎత్తు!

కథలోని 'మహాశిల్పి' చెక్కిన కళా ఖండాన్ని కథామూలం దెబ్బతినకుండా చిత్రించిన తీరు అనితరసాధ్యం!

నేలనాన్చిన ఎడమ కాలు మీద మెలి వేసిన కుడి కాలు వ్రేళ్ల మీద అలవోకగా నిలిచిన తీరు తీరే! సుకుమార లాలిత్యాన్ని వొలకబోస్తూ కాలి పట్టీలతో, జాలువారిన పమిట కొంగుతో, కనువిందుచేసే ఆ పాదాలు ఆ 'మహాశిల్పి' చెక్కిన ఆ 24 అడుగుల సుందరిని మన మనోనేత్రం అలవోకగా దర్శించగలదనడంలో ఏ మాత్రం సంశయం లేదు!

ఇదంతా ఒక ఎత్తయితే ఆ కళాఖండాన్ని చూస్తున్న ఆ ఇద్దరి ముఖకవళికలు మరో ఎత్తు! అతని ముఖంలో ఒక నిలువు గీత, ఒక అడ్డ గీతతో సంభ్రమాశ్చర్యాలనూ, ఆమె ముఖంలో ఒక నిలువు గీత, రెండు అడ్డ గీతలతో అంతులేని విషాదాన్నీ పలికించడం బాపు ట్రేడ్‌మార్క్! నిలువు గీతతోనే ఆమె నుదుట కుంకుమ దిద్దడం మరో విశేషం!

ఈ కథా, కథాచిత్రమూ ప్రచురింపబడి ఇప్పటికి సరిగా 50 ఏళ్లు అయినా ఇప్పటికీ గుర్తుకొస్తుండడం వాటి గొప్పదనాన్ని చెప్పకనే చెబుతున్నట్లు లెఖ్ఖ కదా!

ఈ కథను కవికుల తిలకుడు, మా మంచి కథా రచయిత దేవరకొండ బాలగంగాధర తిలక్ కూడా మెచ్చుకోవడం కథా రచయిత సుకృతం!

**286**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచన'ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

286 (మార్చి, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితాసంపుటి)

## వలయం..!

రేఖాచిత్రం



వీధులన్నీ తిరిగి తిరిగీ
ఆడిపాడీ, అలసి సొలసీ
అమ్మ ఒడిలో సేదదీరిన జ్ఞాపకం....!
సాయంకాలపు ఆకాశంలో
అద్భుత దృశ్యాల్ని చిత్రిస్తూ
గూటికి తిరిగొస్తున్న పక్షి గణం....!
కొండలు చుట్టీ, కోనలు దాటీ
సుదీర్ఘ పయనం చివర
సాగరుని కలిసిన నదీ సాదృశ్యం....!
గణితంలో ప్రతిసారీ
ఎంత పెద్దగా తానెదిగినా
కేంద్రాన్ని ఒదిలిపోని జ్యామితీ వృత్తం....!
వీటన్నిటికీ మరో అర్థం.... అన్వయం....
ఇప్పటికి తెలిసింది.....
ఎక్కడేం చేసినా,
ఎప్పుడేం రాసినా.....
ఈ పద చిత్రాల పరిమళాలు
నీ చుట్టూ వలయాలై పరిభ్రమిస్తున్నప్పుడు....!!

*(సెప్టెంబర్, 2003)*

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2016

Signature of the Publisher.



# బీనాదేవి

## సరికొత్త

## సీరియల్ నవల

# మనస్సాక్షి

## త్వరలో ప్రారంభం!

# మనలో మనిషి



## డి.వి. నరసరాజు




**1954,** మార్చి 19 శుక్రవారం సాయంత్రం ఆరున్నర గంటలకి ఒక గొప్ప ఘోరాన్యాయం జరిగిపోయింది. నేను సాయంత్రం బాడ్మింటన్ ఆడుకుని వచ్చేసరికి ఇంట్లో మా అమ్మ తప్ప ఎవరూ లేరు. నాన్నగారు ఊరు వెళ్ళారు. పిల్లి ఊరు వెళ్తే పిల్లలు ఎంత గోలగా, సందడిగా ఉండాలి! కాని ఇల్లు భరించటానికి వీల్లేనంత నిశ్శబ్దంగా ఉంది.

నాకు అర్థమైపోయింది – నన్ను తీసుకువెళ్ళకుండా ఇద్దరు పెద్ద పిల్లలు, నాకు అన్యాయం చేసి, ఆ రోజునే సరస్వతి హాల్లో రిలీజ్ అయిన వాహిని వారి 'పెద్దమనుషులు' సినిమాకి వెళ్ళారని.

ఆ రోజుల్లో సినిమాకి వెళ్ళటం అంటే ఎంత గొప్ప అనుభవం! సాయంత్రం పెందలాడే భోజనం చేసి అరగంట ముందరే సినిమా హాల్‌కి వెళ్లి టికెట్లు కొనుక్కుని 'ముందు సీట్లపై కాలు పెట్టరాదు' స్లయిడ్ పడకముందే సీట్లో కూర్చుని చివరిదాకా – అంటే మూడో 'జయహే...' అయ్యేవరకు సాంతం చూసేవాళ్ళం. సెలవలిస్తే ఒకటో రెండో సినిమాలని చూడనిచ్చేవారు. నాకు ఎస్.ఎస్.ఎల్.సి.(11వ తరగతి) పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. 22న... అంటే సోమవారం మరో పరీక్ష ఉంది. సోమవారం అయితే నేనూ వెళ్ళేవాడిని. కానీ వాళ్ళిద్దరూ కొంపలంటుకుపోయినట్టు మొదటి రోజే వెళ్లిపోయారు.

దేవుడున్నాడు. ధర్మం గెలుస్తుంది.

కాకినాడలో ఉద్యోగం చేస్తున్న పెద్దన్నయ్య అనుకోకుండా దిగబడ్డాడు. నాకు జరిగిన అన్యాయానికి విచారించాడు. నాన్నగారు ఊళ్ళో లేనందుకు సంతోషించాడు. నన్ను రెండో ఆటకి తీసుకువెళ్ళాడు.

ఆ సినిమాకి కథ, సంభాషణలు వ్రాసిన ఆయన పేరు 'డి.వి. నరసరాజు' అని టైటిల్స్‌లో వేసారు. ఆ విధంగా నాకు నరసరాజుగారి పరిచయభాగ్యం కలిగింది.

కనకసుందర గోవింద వరద గంగాబాయి భర్త హరిద్వారం వెళ్లి ఆశ్రమం మార్చుకున్నాడని తెలిసింది. శేషావతారం ఇంట్లో ఆసుపత్రి వాసన రావటానికి కారణం అతగాడు కడుపులో గుల్మంగా ఉంటె మందుచ్చుకుంటాడని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**కమన శర్మ**

కథాపీఠం

## పురస్కార ప్రదాతలకు విన్నపం!

ఈ శీర్షిక ఇచ్చిన స్ఫూర్తి రచనాభిమానులను ఎంతగా ఆకట్టుకున్నదంటే చాలామంది కోరికను సకాలంలో అమలు చేయడంలో అశక్తులమౌతున్నాము. మాకు ఇప్పటిదాకా అందిన పురస్కారాలను ఈ డిసెంబరులోగా ప్రచురించడానికి ప్రణాళిక రచించడం జరిగింది. ప్రతీ నెలా రెండు చొప్పునా, కొండొకచో మూడు పురస్కారాల చొప్పునా ఇవ్వ సంకల్పించిన మీదట ప్రస్తుతం మా కందిన అభ్యర్ధనలన్నింటినీ 2016, డిసెంబరు నాటికి ఆచరణలో పెట్టగలమని అనుకుంటున్నాము.

ఆ కారణంగా మున్ముందు 'కథాపీఠం పురస్కారం' ఇవ్వదలచినవారు వారి అభ్యర్ధనలను 2017లో మాత్రమే పరిగణనలోకి తీసుకునే వీలుంటుందని గమనింప ప్రార్ధన! గతి తప్పకుండా ప్రతీ ఏడాదీ ఈ పురస్కారం అందజేస్తున్న వారికి ఈ నిబంధన వర్తించదని మనవి!

– సం॥

## కొద్ది నెలలలో ప్రారంభం!

## అప్రకటిత నవల

రచన

## క్రొవ్విడి లక్ష్మన్న



# ఎజికె కథలు

'ఎజికె' (అను) 'ముద్ర' కృష్ణమూర్తి (లేక)

## ఎ.జి.కృష్ణమూర్తి

(28-04-1942 :: 05-02-2016)

**మ**న దేశపు ప్రచార రంగాన్ని ఓ పెద్ద మలుపు తిప్పిన వాడూ, వ్యాపార దిగ్గజం ధీరూబాయ్ అంబానీ ప్రాపకం పొందినవాడూ చిన్నతనంలో తాను పిల్లలకు టీకాలు వేసే వేక్సినేటర్‌గా, స్టెనోగా ఉద్యోగించానని చెప్పుకున్నాడంటే ఆయన వ్యక్తిత్వం ఏమిటన్నది ఎవరికైనా అవగతమౌతుంది. అలాంటి కృష్ణమూర్తిగారితో అనుబంధం కలిగి ఉండడం ఎవరికైనా గొప్పగానే ఉంటుంది మరి!

ఆయన రచయితగా రూపాంతరం చెందిన తరువాతే మా అనుబంధం బలపడింది. ఆయనతో ఇ-మెయిల్ ద్వారా ఆయన రాస్తున్న 'కాలమ్' మీద ఇంటరాక్షన్...

ఓ రోజు ఫోన్‌లో పలకరించేరు.

'దాదాపు ప్రారంభం నుంచీ నేనూ, నా భార్యా 'రచన' పాఠకులం' ; 'మీరూ బాపట్ల వారే కదా...' ; 'అరవైలలో రెండు కథలు రాశాను... మళ్లీ కథలు రాద్దామని ఉంది. నచ్చుతాయేమో చూడండి' లాంటి మాటలు దొర్లేయి.

పబ్లిష్ అయిన కథల వివరాలడిగితే 'తానొకటి తలిస్తే ...' పత్రికలో 'రాధ' పేరిట వచ్చిందనీ, 'గాలివాన' చిత్రగుప్తలో కాబోలు అనీ అన్నారుగానీ మరిన్ని వివరాలు చెప్పలేకపోయేరు. వేటాడగా వేటాడగా పత్రికలోని కథ దొరికింది. అది 'రాధ' పేరిట కాకుండా 'ఛాయ' పేరిట ప్రచురింపబడింది. ఆ కథ జూలై, 2013 'రచన'లో పునః ప్రచురించడం జరిగింది – బాపుగారి సరికొత్త బొమ్మతో!

రెండో కథ ఇప్పటికీ ఇంకా దొరకలేదు.

ఓ రోజు ఆయన 'ప్రగతి', 'డిగ్నిటీ హోమ్స్' అనే రెండు కథలు పంపేరు. కాలమ్స్ రాసే ఈయన కథలెలా ఉంటాయోనని సంశయిస్తూనే చదివేను. చదవడం పూర్తి కాగానే నన్ను నేను మందలించుకున్నాను, నా సంశయానికి.

బొమ్మ వేయడానికి 'ప్రగతి' చదివిన చంద్ర వెంటనే ఫోన్‌లో ఆ కథని ఆకాశాని కెత్తేసేడు. ఆ మర్నాడుదయం కృష్ణమూర్తిగారు ఫోన్ చేసి 'రాత్రి చంద్రగారు అమెరికా నుంచి ఫోన్ చేసి కథ గురించి ఎనలిటికల్‌గా చాలాసేపు మాట్లాడారు' అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచేరు.

ఆ వూపుతో ఆయన చాలా కథలే రాసేరు. 2013లో 'ఎజికె కథలు' శీర్షికన 'రచన'లో ఏడు కథలు వచ్చేయి. అవి 2014, జనవరి 1న పుస్తకరూపంలో వచ్చేయి. ఆ తర్వాత మరో రెండు కథలు రాసి 'రచన'లో ప్రచురించేరు.

తన ఆత్మకథ 'ఇదండీ నా కథ'లోనూ, 'ఎజికె కథలు' లోనూ నా గురించి కూడా నాలుగు నాలుగు వాక్యాలు ఆయన రాయడం ఓ మధురానుభూతి!

2008లో మా ఇంట్లో జరిగిన ఓ శుభకార్యానికి వచ్చినప్పుడు కలిసేం. తర్వాత మరో సందర్భంలో ఆయన ఇంటి పేరు 'అచ్యుతుని' అని తెలిసినప్పుడు ఆయన మరింతగా తెలిసొచ్చేరు. మా చిన్నప్పుడు అందరం ఇంటిపేరుతో కలిపి పిలుచుకునే వాళ్లం.

అలా నా చిన్నప్పటి పేరు 'యడ్లపాటి శాయి'...

అప్పుడు తెలిసింది ఆయన మా స్కూల్‌మేట్ అని.

అంతటి బిజీ మనిషీ మూడు నాలుగుసార్లు వచ్చి కొన్ని గంటలు నాతో గడపడం మరిచిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది!

– శాయి

# 'రచన'తో ఎ.జి. కృష్ణమూర్తిగారు

From the desk of

A. G. Krishnamurthy

9.10.12

శ్రీ రచన గారికి

నమస్కారం.

[illegible]

2

[illegible]

శుభాకాంక్షలతో

ఎ.జి. కృష్ణమూర్తి

9.10.12

From the desk of

A. G. Krishnamurthy

19/7/14

శ్రీ రచన గారికి.

నమస్కారములు.

[illegible]

2

[illegible]

ఎ.జి. కృష్ణమూర్తి

19/7/14

# చరిత్ర-శిథిలం

కె.వివేకానందమూర్తి



# ఆనాటి జ్యోతి మాసపత్రిక కథ • అందాల బొమ్మతో...

ఉన్నట్టుండి ఏదో భరించలేని శబ్దం గుండె బద్దలు చేసింది. అధిగమించిన వేగంతో పరిగెత్తుతున్న బస్సు ప్రయాణీకులందర్నీ ఒక్కసారి కుదిపి, బాణం తగిలిన పక్షిలా కీచుమంటూ అరిచి హఠాత్తుగా ఆగిపోయింది.

డ్రైవరు కిందికి దిగేడు. చక్రాల వేపు వొంగి పరిశీలనగా చూస్తూ అన్నాడు – 'దిగండి! బండి దెబ్బ తింది'

కండక్టరు కూడా దిగి చూసేడు. అదే మాట తనూ చెప్పేడు. ప్రయాణీకులందరం క్రిందికి దిగేం.

వెనుక వైపు వెలికి వచ్చిన చక్రాల కేసి చూస్తూ – డ్రైవరు కండక్టరుతో ఏదో మాట్లాడుతున్నాడు. ఓ ముసలాయన కండక్టర్ని అడిగేడు – 'రిపేరీ వొచ్చిందేవిటి?'

'మరేనండి'

'ఇప్పుడప్పుడే కదల్దేవిటి?'

'కదల్దండి' – కండక్టరు ఏదో హామీ ఇస్తున్నట్లు చెప్పేడు.

'అసలేవైందేవిటి?' – మళ్ళీ అడిగేడు ముసిలాయన.

'ఎనక సెక్రాలు దెబ్బతినాయ్ – నాలుగ్గజాలు ఎదర కెళిపొస్తే బండి తిరగపడి పోయేది. లేచినేళ మంచిది'

'సైడు మిర్రర్లోంన్నూసేను. రెండూ ఎలిపికొచ్చీసియ్' – డ్రైవరు తన సామర్థ్యాన్ని ప్రకటించుకున్నాడు.

ముసిలాయన ముక్కు మీద వేలేసుకున్నాడు.

ఆయన భార్య కాబోలు గుండెల మీద చెయ్యి పెట్టు కుంది. ఆ చెయ్యి క్రింద మంగళసూత్రాలున్నాయి.

ఎవరో మరో వ్యక్తి అన్నాడు –

'ఎంత ప్రమాదం తప్పింది!'

'ఇప్పుడేవిటి చెయ్యడం?' – మరో ఆసామీ ప్రశ్నించేడు.

'సెక్రాలు ఫిరాయించాలండీ' – డ్రైవరు జవాబు చెప్పేడు.

'ఎంత సేపవుతుంది?' – నేనడిగేను.

'సెప్పలేనండి – యిటేపొచ్చే లారీ ఏదన్నా ఆపుసేసి వొయిజాగెల్లి హెడ్డాపీచుకి రిపోర్టిస్తే, స్పేరు బండో, రిపేరీకి జీపో తోల్తారు. నేనెల్లాలి – ఆళ్లు రావాలి. ఫిటింగిచ్చాక బండి కదలాలి. ఏటి సేత్తాంలెండి? నయ్యం! పేణాలు దక్కెయ్!' – డ్రైవరు జవాబు చెప్పేడు.

మళ్ళీ ఎవరో విద్యార్థి అడిగేడు –

'మరయితే అందాకా రాంభజనే అన్నమాట?'

'మరి తప్పదండి. లేటవుద్ది సేనా' అన్నాడు కండక్టరు.

అప్పటికే జనం చాలామంది చుట్టూరా చెట్ల క్రిందికీ, పచ్చిక మీదికీ చెదిరిపోయేరు. రాంభజన చేస్తానన్న విద్యార్థి కూడా, మరో నలుగురు మిత్రబృందంతో కలిసి కాస్త దూరంలో మెత్తటి గడ్డిమీద బైఠాయించేడు. భజన మొదలు పెట్టేందుకేమో – జేబుల్లోంచి చిడతలు తీస్తారు లావుంది అనుకున్నాను. కాని పేక తీసి ఆట పరిచేరు – చప్పుడు లేని భజన!

వొంటరి ప్రయాణీకుణ్ణవడంవల్ల నా కేమీ తోచడం లేదు. కాస్సేపటి క్రితం బస్సులో కూర్చుని మరో రెండు గంటలకల్లా విశాఖపట్నంలో కాఫీ త్రాగొచ్చు ననుకున్నాను. తీరా ఇపుడు కాఫీ త్రాగడం కోసమే ప్రాణాల్తో మిగిలినట్ట యింది. చేతి వాచీ చూసుకొన్నాను. నాలుగైంది. సాయం త్రపు చల్లదనం కొంచెం కొంచెం తెలుస్తోంది. ఎండలో తారురోడ్డు ఎంచక్కా మెరుస్తోంది. రోడ్డు కిరువైపులా పచ్చని చెట్లూ, పొలాలూ, పొదలూ... దూరాన ఎత్తుగా కొండలూ, ఇంకా ఎత్తుగా వంగిన ఆకాశం... ప్రకృతి అందం ప్రయా ణంలో బాగా కనబడుతుందనుకుంటా.

రుమాలుతో ముఖం తుడుచుకుని దూరంగా చూసేను.

చెట్ల మధ్య ఏదో చిన్న పల్లెటూరు కనబడింది. దాదాపు మైలు దూరం ఉండొచ్చు. ఎలాగో అలా నాకూ కాలహరణం చెయ్యాలనుకుంది. మెల్లగా కదిలేను. పిల్లగాలి పీలుస్తూ, పిల్లకాలువ గట్లు దాటుకుంటూ నెమ్మదిగా నడిచేను.

అరగంట గడిచేసరికి ఆ ఊళ్ళోకి అడుగు పెట్టేను.

బాగా చిన్న వూరులా ఉంది. బహుశా వెయ్యి గడప ఉంటుందేమో. ఇళ్ళన్నీ దాటుకుంటూ మట్టిరోడ్డు మీద మరో నాలుగు నిముషాలు నడిచేక చెరువొకటి కనబడింది. చెరువు కివతలగా ఒంటిగా, వెలివేయబడినట్టున్న ఒక పాత పెంకుటిల్లు జబ్బు మనిషిలా నిలబడి ఉంది. దాని కెదురుగా చిన్న ఖాళీ స్థలం ఉంది. స్థలమంతా పచ్చిక మొలిచింది.

బాగా నడవడం వల్ల కాళ్ళు పీకుతున్నాయి. అక్కడికి పోయి కాస్సేపు కూర్చుందామనిపించింది. అటువైపు కది లేను. పచ్చికలోకి అడుగు పెట్టగానే స్థలం మధ్యగా ఏదో నా దృష్టి నాకర్షించింది. చకచకా అక్కడికి వెళ్ళేను.

అది ఏదో మహాశిల్పం తాలూకు అవశేషం. మోకాళ్ళ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన

బాపు

ఉత్తర రచన

## తొమ్మిది ‘రచన’ సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ ‘రచన’ తొమ్మిది సంచికలను “బాపు ఉత్తర రచన” స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇష్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది ‘రచన’ సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020